# అనుమానస్పద మృతి - మృతదేహానికి రీ పోస్ట్ మార్టం



**సీతానగరం, పెన్ పవర్, :13జూన్ :**తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గం సీతానగరం మండలంలోని కూనవరం గ్రామంలో అమానుష ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలు దుర్గ భవానికి సంవత్సరం క్రితం కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన వెంకట దుర్గా హనుమాన్ కుమార్ తో వివాహం జరిగింది. దుర్గాభవాని అనే 8 నెలల గర్భిణీ రెండు నెలల క్రితం అనారోగ్యంతో మరణించిందని కుటుంబ సభ్యులు అంతిక్రియలు చేశారు. ఆమె మరణానికిముందు భర్త భార్యతో గొడవ పడినట్లు ఫోన్ కాల్స్ సంభాషణలు ఆధారంగా తమ కూతురు మరణానికి కారణం అంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి పోలీసులు రీ పోస్టుమార్టం కోసం రెండు నెలల క్రితం పూడ్చి వేసిన భార్య మృత దేహాన్ని వెలికి తీసిన పోలీసులు బాధితురాలు ఇంటి దగ్గర ఎస్సై ఎల్. శ్రీను. విచారణ కొనసాగించి రీ పోస్టుమార్టం నిర్వహించారు. సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కూతురు చావుకు కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు ఏ ఆడబిడ్డకు రాకూడదని తెలిపారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# కృష్ణునిపాలెం కేంద్రంగా భారీ మట్టి ధాందా...ప్రభుత్వ ఆదాయాన్ని భారీ గండి...

## అధికార యంత్రాంగపాత్ర పై అనుమానాలు...?????

**గోకవరం పెన్ పవర్ జూన్ 13 :--** మండలంలోని మట్టి మాఫియాకి కేంద్రంగా కృష్ణుని పాలెం చరిత్ర సృష్టించ బోతుంది. సుమారు రెండు నెలలుగా గోకవరం మండలం కృష్ణునిపాలెం శివారు వెంకటాపురం లో ఉన్న చెరువులో లక్షలాది రూపాయల మట్టి అక్రమ మార్గంలో తరలిపోతుంది మట్టి మాఫియాకి మండలం లోని కృష్ణునిపాలెం రికార్డు స్థాయి సృష్టించబోతుందని అనడంలో అతిశయోక్తి లేదు, స్థానికంగా ఉన్న రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు కనీసం అనుమతి లేకుండా జరుగుతున్న ఈ మట్టి దందాపై కన్నెత్తి చూడకపోవడంతో పట్ల ఈ మట్టి దందాలో వారు భాగస్వాము.. లా... అనే ప్రశ్నలు ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా ఉందని అలా కాకపోతే కనీస అనుమతులు లేకపోయినా ఇంత భారీ స్థాయిలో అక్రమ మార్గంలో మట్టి తరలించడాన్ని ఎందుకు పట్టించు కోకుండా వదిలేస్తున్నారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత రెండు నెలలుగా సుమారు కోటి రూపాయల వరకు మట్టి మాఫియా నేతల జేబులకు చేరుండొచ్చు అంటూ పలువురు గుసగుసలాడుతున్నారు. పోలవరం జిల్లా తూర్పుగోదావరి జిల్లా ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న వెంకటాపురం చెరువు నుండి అనునిత్యం పదుల సంఖ్యలో టిప్పర్లు రై.. రై.. రై..మంటూ భారీగా మట్టి తరలిస్తున్న ఎంతోమంది ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు లాంటివాళ్ళు పోలవరం జిల్లాకు వెళ్లడం రావడం జరుగుతూ ఉంటది .







అయినా కనీసం అధికారులు ఉన్నారని ఆలోచన కూడా లేకుండా ఈ మట్టి దందా అని నడపడం పట్ల అధికార పార్టీ పెద్దల హస్తం ఉందేమో అని పలు అనుమానాలు స్థానిక ప్రజలకు కలగక మానదు. గత పది రోజుల క్రితం గోకవరం మండలం కృష్ణునిపాలెం రెవిన్యూ పరిధిలో శ్రద్ధ కాలేజ్ సమీపంలో ఉన్న ఒక కొండ నుండి ఇదే మట్టి మాఫియా నిర్వాహకులు భారీ స్థాయిలో మట్టిని తవ్వి తరలిస్తుండగా ఆ తరలిస్తున్న వాహనాల కాస్తా ఏజెన్సీ ప్రాంతమైన పోలవరం జిల్లా దేవిపట్నం మండలంలోని ఫజుల్లాబాద్ గ్రామాన్ని కలుపుకొని రావాల్సి ఉండడంతో గిరిజన సంఘాల వాళ్ళు ఆవాహనాలు నిలుపుదల చేయడం జరిగింది . ఆ సందర్భంలో కూడా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది ఏది ఏమైనా కనీస అనుమతులు లేకుండా ఇంత భారీ స్థాయిలో అక్రమ మట్టి రవాణా జరగడాన్ని నిరోధించలేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ వారి స్పందించి సంబంధిత నీటిపారుదల శాఖ రెవెన్యూ శాఖ మండల స్థాయి అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## కేశవ రాయుడు పాలెం అంగన్‌వాడీ కేంద్రం వద్ద మురుగు



**ఏలూరు జూన్ 13 పెన్‌పవర్ :**మండల కేంద్రం పెదపాడు కేశవరాయుడు పాలెం అంగన్ వాడీ కేంద్రం వద్ద మురుగు చేరడంతో కేంద్రంలో చిన్నారులు రాకపోకలకు కష్టంగా మారిందని ద్విచక్రవాహన దారులు,పాదచారులు వాపోతున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు నీరు రోడ్‌పై నిలవడంతో డ్రైనేజీలో మురుగు పారే వీలులేక వర్షపునీటిలో కలిసి దుర్వాసన వస్తాందని కాలనీ నివాసితులు వాపోతున్నారు.కేంద్రం ఎదురుగా నూతనంగా ఇంటి నిర్మాణం చేయడంతో మురుగువెళ్లే దారి లేక రహదారిపై నీరు నిలిచిపోతోంది.అంగనన్ వాడీ చిన్నారులు కేంద్రానికి వేళ్లాలంటే ముగునీటిలో నడిచి వెళ్లాల్సి వస్తోందని చిన్నారుల తల్లి తండ్రులు వాపోతున్నారు.ఈ సమస్యను పంచాయితీ కార్యాదర్శి భవానీ దృష్టికి తీసుకువెళ్లగా గత మూడెళ్లుగా అక్కడ సమస్య ఉందని,అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.తాత్కాలికంగా అక్కడ మురుగును వర్షపు నీటిలో కలువకుండా స్తంభించిన నీటికి దారి చూపేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# అందేఖాన్ గూడెంలో తాగునీటి ఎద్దడి





- అలుముకున్న చీకటి..పారిశుధ్య సమస్యలు
- వీధి దీపాలు వెలగడం లేదు

**ఏలూరు జూన్ 13 పెన్‌పవర్ :** పెదపాడు మండలం కొత్తముప్పర్రు పంచాయితీ పరిధిలోని అందేఖాన్ చెరువు వద్ద నివాసితులు దాహం కేకలు వేస్తున్నారు .కాలనీలో 60 కుటుంబాలకు చెందిన 130 మంది జనాభా నివసిస్తున్నారు.కాలనీలోని ఉన్న ఓహెచ్ఆర్ నుండి తాగునీరు సరిపడా సరఫరా కావడంలేదని,వీధిదీపాలు వెలగడం లేదని,డ్రైనేజీ సౌకర్యం లేక వీధులలో మురుగుతో ఛిద్రంగా మారుతున్నాయని,డ్రైనేజీల నిర్మాణాలకు తెచ్చిన పైపులు ఏళ్ల తరబడి కాలనీలో డ్రైనేజీలు నిర్మింరచక శిధిలావస్థకు చేరుకున్నాయని అందేఖాస్ చెరువు నివాసి అబ్రహం పేర్కోన్నారు.అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించి,వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం


**గంగవరం, పెన్ పవర్, జూన్ 12:** స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశా లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి తెలిపారు. ఐదో తరగతిలో 80 సీట్లు ఉన్నట్లు వివరించారు. ఆసక్తి గల తల్లిదండ్రులు పాఠశాలలో సంప్రదించాలని, గంగవరం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించాలి



**గంగవరం, పెన్ పవర్, జూన్ 13:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమం గంగవరం మండలంలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.అసిస్టెంట్ ఓటర్ల నమోదు అధికారి, తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 15 నుంచి జూలై 14 వరకు మండలంలోని 37 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరు వివరాలను పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాల్లో అవసరమైన చేర్పులు, తొలగింపులు, సవరణలు చేపట్టనున్నారు.అలాగే, 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే యువత నుంచి కొత్త ఓటరు నమోదు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత బూత్ లెవల్ అధికారులు, ఏఈఆర్వో లేదా గంగవరం తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఓటరు జాబితాల స్వచ్ఛీకరణ, ఖచ్చితత్వం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఓటరు చురుకుగా పాల్గొని తమ వివరాలను పరిశీలించుకోవాలని, అలాగే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్ కోరారు.

# మహిళల భద్రతపై అవగాహన సదస్సు:- ఎస్సై ఎల్ శ్రీను




**సీతానగరం, పెన్ పవర్, :13జూన్ :**మహిళల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఎస్సై ఎల్.శ్రీను నాయక్ అన్నారు.
తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నర సింహా కిషోర్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి సిహెచ్. జీవన మరియు కోరుకొండ సీఐ. ఎస్ వి. వి. ఎస్ మూర్తి సూచనలతోసీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళల భద్రతపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఓటిపి బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోకూడదని అపరచిత ఫోన్ కాల్స్ సోషల్ మీడియాలో జరుగుతున్న మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగం అక్రమ రవాణా పై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మహిళలు ఆపదలో ఉన్నప్పుడు స్మార్ట్ ఫోన్‌లోని 'శక్తి యాప్' ఏ విధంగా రక్షణ కవచంలా పనిచేస్తుందో డెమో ద్వారా వివరించారు. ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టం ప్రాధాన్యతను వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలను హెచ్చరించారు. బాలికల ఎదుగుదల, వారి రక్షణ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ



వహించాలని కోరారు. మహిళలకు రక్షణ కల్పించడమే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యం. ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయండి, మీ వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతాం అని ఎస్సై ఎల్ . శ్రీను భరోసా ఇచ్చారు.

